# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# ప్రశ్నాపత్రాల తయారీ - సూచనలు
# సామాన్యశాస్త్రము / జీవశాస్త్రం / భౌతిక రసాయన శాస్త్రాలు

- మీకు ఇవ్వబడిన ప్రశ్నాపత్రాలు నమూనాలు మాత్రమే. ఉపాధ్యాయులు ఆయా తరగతుల విషయ ప్రాధాన్యత, పరీక్ష తీరు (యూనిట్ / టెర్మినల్), విద్యార్థుల స్థాయి ఆధారంగా స్వంతంగా ప్రశ్నాపత్రాలు తయారు చేసుకోవాలి.
- ప్రతి ప్రశ్నాపత్రానికి భారత్వ పట్టికలు ఇవ్వబడినాయి. ఉపాధ్యాయుడు తాను తయారు చేసుకోబోయే ప్రశ్నాపత్రానికి ముందుగా భారత్వాలను తప్పని సరిగా నిర్ణయించుకోవాలి. లేని యెడల ప్రశ్నాపత్రం అసమగ్రంగా ఉండి విశ్వసనీయత కోల్పోతుంది.
- ప్రశ్నాపత్రాన్ని విద్యాప్రమాణాల ఆధారంగా (ఏడు విద్యాప్రమాణాలు నిర్ణయించబడటం మీకు పరిచయమే) రూపొందించుకోవాలి. ఒక్కొక్క అధ్యాయము ఒక్కొక్క ప్రమాణానికి అధిక ప్రాధాన్యతను యిచ్చే విధంగా ఉండవచ్చు. కాబట్టి ఆయా ప్రాధాన్యాలను గుర్తించి ప్రశ్నాపత్రాన్ని రూపొందించుకోవాలి.
- అన్ని విద్యాప్రమాణాలను పరిగణనలోనికి తీసుకోవాలి. ఏదైనా పాఠ్యాంశంలో ఒక విద్యాప్రమాణానికి సంబంధించి ప్రశ్నలు రూపొందించడం అసాధ్యమైనపుడు, తప్పని పరిస్థితుల్లో ఆ ప్రమాణాన్ని ఆపరీక్షకు మాత్రమే మినహాయించుకోవాలి.
- ప్రయోగాలు, సమాచార నైపుణ్యాలు, ప్రాజెక్టు పనులకు సంబంధించి విద్యార్థులచే నిర్వహించబడిన వాటిపై ప్రశ్నలు ఇవ్వాలి.

  లేదా

  ఇది వరకే నిర్వహించబడి ఉంటే అప్పటికే రికార్డు చేయబడిన ప్రతిస్పందనలను అనుసరించి విద్యార్థుల ప్రగతిని మదింపు చేసి ప్రస్తుత ప్రశ్నాపత్రంలో జవాబుగా నమోదు చేయాలి.

  లేదా

  పరీక్ష ముందు రోజులలో కాని తర్వాత రోజులలో కాని వీలున్న కొన్ని ప్రయోగాలను వ్యక్తిగతంగా కాని జట్టులుగా కాని ఇచ్చి ప్రయోగ నిర్వహణ తీరును ఉపాధ్యాయుడు పరిశీలించి విద్యార్థులను అంచనా వేయాలి.
- ప్రశ్నాపత్రంలో కొన్ని ప్రశ్నలు (ప్రశ్నాపత్రం మొదట్లో ప్రశ్నసంఖ్యలు యివ్వబడ్డాయి) ఉపాధ్యాయులు చదివి విద్యార్థులచే నిర్వహింపచేయాలి. గ్రేడింగ్ యివ్వాలి.
- 3, 4 తరగతులలో మౌఖిక ప్రశ్నలు ఇవ్వబడినాయి. వాటికి సుమారు 30 శాతం (3వ తరగతి), 20 శాతం (4వ తరగతి) భారత్వం యివ్వబడింది.
- ప్రశ్నలు విద్యాప్రమాణాల విభాగాలుగా ఇవ్వబడినాయి. వాటిలోనే వ్యాసరూప, లఘు, సమాధాన, నిర్థిష్టోత్తర ప్రశ్నలుగా ఉండాలి.
- యూనిట్ పరీక్షలు 50 ని॥ల కాలం, టెర్మినల్ పరీక్షలు రెండు గంటల కాలానికి రూపొందించబడినది. (ప్రాజెక్టులు, ప్రయోగాలు మినహా).

- వ్యాసరూప ప్రశ్నలకు సుమారుగా 4 నుండి 5 ని॥ సంక్షిప్త సమాధాన ప్రశ్నలకు 2 నుండి 3 ని॥ నిర్దిష్టోత్తర ప్రశ్నలకు 11/2 ని ॥గా ప్రశ్నాపత్రం రూపొందించబడినది.
- మౌఖిక ప్రశ్నలు అందరు విద్యార్థులకు ఒకే ప్రశ్న కాకుండా ముందుగా కొన్నింటిని (ప్రశ్నలనిధి) తయారు చేసుకుని ఉంచుకోవాలి.
- ప్రశ్నాపత్రాలలోని రోమన్ సంఖ్యలు విద్యాప్రమాణాలను తెలియజేస్తాయి.

## ప్రశ్నల వారీ గ్రేడింగ్ విధానము.

| గ్రేడు | గ్రేడు విలువ (నుండి - వరకు) | గ్రేడ్ వివరములు | విలువ |
|---|---|---|---|
| "C" గ్రేడు | 0 నుండి 1 వరకు | (తప్పని సరిగా సహాయం అవసరం) Need Help | 1 |
| "B" గ్రేడు | 1.1.నుండి 2 వరకు | (పర్వాలేదు) Fair | 2 |
| "B+" గ్రేడు | 2.1 నుండి 3 వరకు | (తృప్తికరం) Good | 3 |
| "A" గ్రేడు | 3.1 నుండి 4 వరకు | (ఉన్నత ప్రగతి) Excellent | 4 |
| "A+" గ్రేడు | 4.1 నుండి 5 వరకు | (అత్యున్నత ప్రగతి) Out Standing | 5 |

ప్రతి ప్రశ్నకు ప్రశ్నాపత్రంపై గ్రేడ్‌లు మాత్రమే నమోదు చేయండి.

**సబ్జెక్టు గ్రేడ్ నిర్ణయం**

గ్రేడ్‌లకు పైన సూచించిన విధంగా పాయింట్లను యిచ్చి పూర్తి గ్రేడ్‌ను క్రింది విధంగా నిర్ణయించండి.

$$= \frac{\text{విద్యాప్రమాణానికి వచ్చిన పాయింట్లు}}{\text{విద్యా ప్రమాణంలోని ప్రశ్నల సంఖ్య}}$$

| A+ | A | B+ | B | C |
|---|---|---|---|---|
| 4.1. to 5 | 3.1 to 4 | 2.1 to 3 | 1.1. to 2 | 0 to 1 |

**ఉదాహరణ :**

4వ తరగతి లోని టెర్మినల్ పరీక్షలో మొదటి విద్యాప్రమాణంలో (విషయ అవగాహన) 5 ప్రశ్నలు యివ్వబడ్డాయి. వాటికి క్రింది విధంగా గ్రేడ్‌లు యివ్వబడినయని అనుకుంటాం.

| Prints | Q1 | Q2 | Q3 | Q4 | Q5 |
|---|---|---|---|---|---|
| Grade | A+ | A | B | C | B+ |

అంటే Q1 = 5, Q2 = 4, Q3 = 2, Q4 = 1, Q5 = 3 గా చెప్పవచ్చు.

$$\text{గ్రేడు} = \frac{\text{విద్యాప్రమాణంలోని ప్రశ్నలన్నింటికి కలిపించిన పాయింట్లు}}{\text{ప్రమాణంలోని ప్రశ్నల సంఖ్య}}$$

$$= \frac{5+4+2+1+3}{5} = \frac{15}{5} = 3$$

= B+ (తృప్తికరము)

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సాంఘికశాస్త్రం - మదింపు పత్రం తయారీకి సూచనలు

సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు యూనిట్ / సంగ్రహణ మూల్యాంకన పత్రాన్ని తయారు చేయడానికి ముందుగా భారత్వ పట్టిక ఈ క్రింది విధంగా రూపొందించుకోవాలి. ఈ భారత్వ పట్టిక దాదాపుగా అన్ని మదింపు పత్రాలకు సమానంగా ఉండటం సమంజసంగా ఉంటుంది.

## భారత్వ పట్టిక - (యూనిట్ మదింపు పత్రం) :

| క్ర.సం. | విద్యాప్రమాణాలు | భారత్వ శాతం | ప్రశ్నల సంఖ్య |
|---|---|---|---|
| I | భావనల అవగాహన | 37.5 శాతం | 3 |
| II | చదివిన దానిపై అవగాహన మరియు చెప్పడం | 12.5 శాతం | 1 |
| III | సమాచార నైపుణ్యాలు | 12.5 శాతం | 1 |
| IV | కారణ కారక సంబంధాలు | 12.5 శాతం | 1 |
| V | మ్యాపింగ్ మరియు చిత్రాల అవగాహన | 12.5 శాతం | 1 |
| VI | ప్రశంస మరియు సున్నితత్వం | 12.5 శాతం | 1 |
| | **మొత్తం** | **100 శాతం** | **8** |

## భారత్వ పట్టిక - 2 (సంగ్రహణాత్మక మదింపు) :

| క్ర.సం. | విద్యాప్రమాణాలు | భారత్వ శాతం | ప్రశ్నల సంఖ్య |
|---|---|---|---|
| I | భావనల అవగాహన | 37.0 శాతం | 5 |
| II | చదివిన దానిపై అవగాహన మరియు చెప్పడం | 7 శాతం | 1 |
| III | సమాచార నైపుణ్యాలు | 14 శాతం | 2 |
| IV | కారణ కారక సంబంధాలు | 21 శాతం | 3 |
| V | మ్యాపింగ్ మరియు చిత్రాల అవగాహన | 14 శాతం | 2 |
| VI | ప్రశంస మరియు సున్నితత్వం | 7 శాతం | 1 |
| | **మొత్తం** | **100 శాతం** | **14** |

## విద్యా ప్రమాణాల ఆధారంగా మదింపు పత్రం తయారీ - సూచనలు

సాంఘికశాస్త్రంలో 6 విద్యా ప్రమాణాలను నిర్దేశించుకోవటం జరిగింది. వాటిని దృష్టిలో ఉంచుకొని తగినన్ని ప్రశ్నలను ఈ క్రింద తెలిపిన విధంగా రూపొందించుకోవాల్సి ఉంటుంది.

| క్ర.సం. | విద్యాప్రమాణం | ప్రశ్నించే విధానం |
|---|---|---|
| 1 | భావనల అవగాహన | • ముఖ్య భావనలు<br>• పోలికలు, సంబంధాలు<br>• భేదాలు చెప్పడం<br>• వర్గీకరించడం<br>• వివరించడం<br>• ఉదాహరణలివ్వడం<br>• కారణాలు చెప్పడం<br>• ప్రాముఖ్యతను గుర్తించడం మొదలగునవి |
| 2 | ఇచ్చిన అంశాన్ని చదవడం, అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం. (సాధ్యమైనంత వరకు పాఠ్యపుస్తకంలోని Case Study సంఘటన / సన్నివేశంలను ఎంచుకోవాలి.) | • Case Study ని చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం.<br>• సమాచారం ఆధారంగా వ్యాఖ్యానించడం<br>• ఒక అంశంపై సొంత అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం.<br>• చదివి తెలుసుకోవడం.<br>• జరిగిన దానిని వర్ణించి చెప్పడం<br>• విచక్షణ చూపడం<br>• క్రమానుగత మార్పులను పరిశీలించడం.<br>• ఆధారాలు, సాక్ష్యాల ద్వారా నాటి పరిస్థితులను అర్థం చేసుకోవడం.<br>• నిత్యజీవితంలో వినియోగాన్ని తెలపడం<br>• ప్రభావాన్ని అర్థం చేసుకోవడం.<br>• సమగ్ర అవగాహనకు రావడం |

| క్ర.సం. | విద్యాప్రమాణం | ప్రశ్నించే విధానం |
|---|---|---|
| 3 | సమాచార నైపుణ్యాలు (విద్యార్థులచే ఏదైనా ఒక ప్రాజెక్టు పనిని ముందుగానే నిర్వహింపజేసి ఉండాలి. దానికి సంబంధించిన గ్రేడును నమోదు చేయాలి. సమాచారాన్ని సేకరించి పట్టికలు, జాబితాలలో నమోదు చేయడం, ఇచ్చిన పట్టికను / సమాచారాన్ని విశ్లేషించి ప్రశ్నలకు జవాబులివ్వడం వంటివి కూడా ఇవ్వవచ్చు). | • సర్వేలు, ఇంటర్వ్యూలు మొదలైన వాని ద్వారా సమాచారాన్ని సేకరించడం.<br>• ఇచ్చిన సమాచారాన్ని విశ్లేషించడం.<br>• సర్వేలను సమర్థవంతంగా నిర్వహించడం.<br>• సందర్శనల నివేదికలను రూపొందించడం.<br>• సేకరించిన సమాచారం ఆధారంగా పరిస్థితులను అవగాహన చేసుకుని తగిన సలహాలు సూచనలు ఇవ్వడం.<br>• పట్టికలు, జాబితాలు రూపొందించడం.<br>• నమూనాలు, పాటలు, నాణేలు, చిత్రాలు మొదలైన వానిని సేకరించడం.<br>• ప్రముఖ వ్యక్తుల గురించి సేకరించిన సమాచారం ఆధారంగా జీవిత చరిత్రలు తయారు చేయడం. |
| 4 | కారణ కారక సంబంధాలు | • ప్రశ్నించే విధానం<br>• సంబంధాలు గుర్తించడం.<br>• కారణాలను తెలుసుకోవడం, గుర్తించడం.<br>• అభిలషణీయ విలువలను ఆచరించడం.<br>• హేతుబద్ధమైన వాదనలు చేయగలగడం.<br>• సామాజిక, సమకాలీన అంశాలపై ప్రతిస్పందన<br>• ప్రభావాన్ని గుర్తించడం<br>• నిర్ధారణకు రావడం. |
| 5 | మ్యాపింగ్ మరియు చిత్రాల అవగాహన | • పటాన్ని గీయడం.<br>• పటాన్ని చదవడం.<br>• పటంలో గుర్తించడం<br>• చిత్రాలను అవగాహన చేసుకోవడం.<br>• చిత్తు పటాలు గీయడం.<br>• వాస్తవ దూరం పటంలో దూరం పట్ల అవగాహన |

| క్ర.సం. | విద్యాప్రమాణం | ప్రశ్నించే విధానం |
|---|---|---|
| 6 | ప్రశంస మరియు సున్నితత్వం | • విలువలను, ఆదర్శాలను పాటించడం.<br>• మానవత్వాన్ని చూపడం.<br>• సాంప్రదాయాలను గౌరవించడం.<br>• భారతీయ ఔన్నత్యానికి గర్వించడం.<br>• కళలు, సంస్కృతులలోని వైవిధ్యాన్ని ప్రశంసించడం.<br>• మంచి సాహిత్యాన్ని ఆస్వాదించడం.<br>• సామాజిక ఆస్తులను, కట్టడాలను పరిరక్షించడం.<br>• ప్రశంస, అభినందన వ్యక్తపరచడం. |

- ప్రశ్నాపత్రాలలో I, II, III, IV, V, VI రోమన్ అంకెల కింద యివ్వబడిన ప్రశ్నలు వరుసగా I భావనల అవగాహన, II చదివిన దానిపై అవగాహన మరియు చెప్పడం, III సమాచార నైపుణ్యాలు, IV కారణ, కారక సంబంధాలు, V మ్యాపింగ్ మరియు చిత్రాల అవగాహన, VI ప్రశంస, సున్నితత్వం - అనే విద్యాప్రమాణాలకు చెందినవిగా ఉపాధ్యాయులు భావించి, జవాబు పత్రాలను మూల్యాంకనం చేయాలి.

# జవాబు పత్రాల మూల్యాంకనం - గ్రేడింగ్

జవాబు పత్రాలను ఉపాధ్యాయులు 5 Point Scale ప్రకారం మూల్యాంకనం చేయాలి. ఉపాధ్యాయులు ప్రతి విద్యా ప్రమాణంలోని ప్రశ్నలకు A+ / A/B+/B/C గ్రేడులను ఇవ్వాల్సి ఉంటుంది. వివిధ గ్రేడుల విలువలు (Points) ను కింది విధంగా మనం గుర్తించుకోవాలి.

| గ్రేడు | గ్రేడు విలువ (నుండి - వరకు) | గ్రేడ్ వివరములు | విలువ |
|---|---|---|---|
| "C" గ్రేడు | 0 నుండి 1 వరకు | (తప్పని సరిగా సహాయం అవసరం)<br>Need Help | 1 |
| "B" గ్రేడు | 1.1.నుండి 2 వరకు | (పర్వాలేదు)<br>Fair | 2 |
| "B+" గ్రేడు | 2.1 నుండి 3 వరకు | (తృప్తికరం)<br>Good | 3 |
| "A" గ్రేడు | 3.1 నుండి 4 వరకు | (ఉన్నత ప్రగతి)<br>Excellent | 4 |
| "A+" గ్రేడు | 4.1 నుండి 5 వరకు | (అత్యున్నత ప్రగతి)<br>Out Standing | 5 |

జవాబులకు పై గ్రేడులను ఇవ్వాలి. అనంతరం గ్రేడుల విలువను వాటికి ఆపాదించాలి. వాటి మొత్తాన్ని ప్రశ్నల సంఖ్యచే భాగించాలి. ఫలితాన్ని బట్టి ఆ విద్యాప్రమాణంలో A+/A/B+/B/C గ్రేడును నిర్ధారించాలి. ఒక ఉదాహరణను యిప్పుడు చూద్దాం.

ఉదా॥ భావనల అవగాహన విద్యాప్రమాణం క్రింద 3 ప్రశ్నలు ఇవ్వబడినవి అనుకుందాం. వాటికి 1, 2, 3వ ప్రశ్నలకు వరుసగా A+, B+, B గ్రేడులు వచ్చాయనుకుందాం. అపుడు ఆ విద్యాప్రమాణం గ్రేడు ఈ క్రింది విధంగా నిర్ణయించవచ్చు.

| క్ర.సం | వచ్చిన గ్రేడు | గ్రేడు విలువ | వి.ప్ర. గ్రేడు |
|---|---|---|---|
| 1 | A+ | 5 | మొత్తం గ్రేడ్ విలువ / ప్రశ్నల సంఖ్య |
| 2 | B+ | 3 | = 10/3 = 3.33 |
| 3 | B | 2 | = A గ్రేడు (3.3 అనేది 3.1 నుండి 4 |
| | **మొత్తం** | **10** | మధ్య గలదు) |

**గమనిక :** భావనల అవగాహన, పఠనైపుణ్యాలు, సమాచార నైపుణ్యాలు కింద 5 అంశాలను ఇచ్చినచో ఆ ఐదింటిని కలిపి ఒకే ప్రశ్నగా భావించి A+/A/B+/B/C గ్రేడును నిర్ధారించాలి. (ఉదా॥కు ఐదూ చాలా బాగా రాస్తే A+)

**సబ్జక్టు గ్రేడు :**

పైన తెలిపిన విధంగా విద్యాప్రమాణాల వారీగా "గ్రేడు"లు లెక్కించి, ప్రగతి పత్రంలో నమోదు చేయాలి. అన్ని విద్యాప్రమాణాల గ్రేడులకు విలువలను ఆపాదించి, మొత్తాన్ని ప్రమాణాల సంఖ్యచే భాగిస్తే "సబ్జక్టు గ్రేడు" వస్తుంది.

**తరగతి గ్రేడు :**

ఇలాగే అన్ని సబ్జక్టుల గ్రేడులకు విలువలను ఆపాదించి, మొత్తాన్ని సబ్జక్టులచే భాగిస్తే తరగతి గ్రేడు వస్తుంది.

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# మాదిరి మదింపు పత్రం
# యూనిట్ పరీక్ష

సమయం : 50 ని॥

విద్యార్థి పేరు : ......................  విషయం : సాంఘికశాస్త్రం

రోల్ నెంబర్ : ......................  తరగతి : 6వ తరగతి

| విద్యాప్రమాణం | వి.ప్ర- I | వి.ప్ర- II | వి.ప్ర- III | వి.ప్ర- IV | వి.ప్ర- V | వి.ప్ర-VI | మొత్తంపై గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | |

---

**I అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. సూర్యుడు ఎల్లప్పుడూ "తూర్పున ఉదయిస్తాడు" కారణం తెలపండి.
2. ఆదిమ మానవుడు వాడిన రాతి పని ముట్లకు, నవీన పనిముట్లకు గల తేడాలను తెలుపుము?
3. డెల్టాలు ఏ విధంగా ఏర్పడుతాయో వివరించండి?

**II** పాఠ్యపుస్తకములోని పేజీ నెం. 34లోని "నేలలు" అనే పేరా చదివి కింది ప్రశ్నకు జవాబు వ్రాయండి.

**ప్రశ్న :** ఏ రకమైన నేలలలో పంట దిగుబడి ఎక్కువగా ఉంటుంది? ఎందుకు?

**III** కింది పట్టిక సహాయముతో మీ గ్రామములో ఉండే పరిస్థితులను తెలిపే పట్టికను తయారు చేయండి.

**పెనమకూరు గ్రామము :**

| క్ర.సం. | పెనమకూరు గ్రామము | వివరాలు |
|---|---|---|
| 1 | పండే పంటలు | పసుపు, అరటి, జామ, వరి, చెరుకు, కూరగాయలు |
| 2 | ప్రజల వృత్తులు | బుట్టలు అల్లడం, గొర్రెల పెంపకం పశువుల పెంపకము, డ్రైవర్లు, కోళ్ల పెంపకం |
| 3 | నివసించే ఇల్లు | గుడిసెలు, పెంకుటిల్లు, మిద్దెలు |
| 4 | పంట నేలలు | నల్లరేగడి, ఒండ్రు నేలలు |

**IV** ఇటీవల కాలంలో రైతులందరూ ఆహార ధాన్యాల ఉత్పత్తి నుంచి ప్రత్తి, చెరుకు, పసుపు లాంటి వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. మార్పు ఏమైనా సమస్యలకు దారితీస్తుందా? ఎట్లు?

**V** మీ పాఠశాల నుండి మీ ఇంటికి దారి చూపుతూ చిత్తు పటాన్ని గీయండి.

**VI** "సమజీవనం" యొక్క గొప్పతనాన్ని వివరించండి.

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# మాదిరి మదింపు పత్రం
# యూనిట్ పరీక్ష

సమయం : 50 ని॥

విద్యార్థి పేరు : ......................  విషయం : సాంఘికశాస్త్రం

రోల్ నెంబర్ : ........................  తరగతి : 7వ తరగతి

| విద్యాప్రమాణం | వి.ప్ర- I | వి.ప్ర- II | వి.ప్ర- III | వి.ప్ర- IV | వి.ప్ర- V | వి.ప్ర- VI | మొత్తం పై గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | |

---

## I. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. ప్రపంచంలో గల సముద్ర మట్టాలన్నీ ఎందుకు సమానంగా ఉంటాయి?
2. జలచక్రం ప్రధాన దశలను వివరించండి.
3. భూమి ఉపరితలానికి, సముద్రపు అడుగు భాగానికి మధ్యగల పోలికలేమిటి?

**II.** మీ పాఠ్యపుస్తకంలోని 4వ పాఠంలో 33వ పేజీ 3వ పంక్తి నుండి 34వ పేజీ 3వ పంక్తి వరకు చదివి తాతారావు అనే మర పడవ గల మత్యకారుని గురించి తెలుసుకుని ఈ కింది ప్రశ్నకు జవాబునివ్వండి.

**ప్రశ్న :** మత్స్యకారుల కంటే మధ్యవర్తులకు ఎక్కువ ఆదాయం రావడానికి కారణములేవి?

**III.** పాఠ్యపుస్తకం 3వ పాఠంలో 23వ పేజీలో ఇచ్చిన "గ్రామచెరువు" గురించిన ప్రాజెక్టు పనిని పిల్లలతో నిర్వహింపజేసి, వారి పనిని బట్టి పిల్లలందరికీ వ్యక్తిగతంగా తగిన గ్రేడులు ఇవ్వవలెను.

**IV.** భూగర్భ జలాల కొరత ఉన్న ప్రాంతాలలో గొట్టపు బావుల తవ్వకం పైన నియంత్రణ ఉండాలి. ఎందుకు?

**V.** ఇవ్వబడిన ఆంధ్రప్రదేశ్ పటంలో కింది వానిని గుర్తించండి.

ఎ. బంగాళాఖాతము  బి. అరేబియా సముద్రము  సి. కృష్ణానది

డి. గోదావరి నది  ఇ. పెన్నానది

**VI.** వరదలు రావడానికి మానవ తప్పిదాలు కూడా ఒక కారణమే ఎట్లు?

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# మాదిరి మదింపు పత్రం
# యూనిట్ పరీక్ష

సమయం : 50 ని॥

విద్యార్థి పేరు : ...................... విషయం : సాంఘికశాస్త్రం

రోల్ నెంబర్ : ....................... తరగతి : 8వ తరగతి

| విద్యాప్రమాణం | వి.ప్ర- I | వి.ప్ర- II | వి.ప్ర- III | వి.ప్ర- IV | వి.ప్ర- V | వి.ప్ర- VI | మొత్తం గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | |

---

## I. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. పౌరకుటుంబం పుట్టుకను తెలిపే పరికల్పనను వివరింపుము?
2. “బక్సారు యుద్ధం ప్లాసీయుద్ధం కన్న ముఖ్యమైనది” అని ఎట్లు చెప్పగలవు?
3. అర్థశాస్త్రం దేనిని అధ్యయనం చేస్తుంది.

**II.** పాఠ్యపుస్తకంలోని 81వ పేజి నందు గల గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై బ్రిటిష్ వారి ప్రభావం అనే అంశాన్ని చదివి కింది ప్రశ్నకు జవాబు వ్రాయుము

**ప్రశ్న :** బ్రిటిష్ వారి అర్థిక విధానాల వలన భారత గ్రామీణ వ్యవస్థ అస్తవ్యస్తమయిందని ఒక ఉదాహరణతో వివరించుము.

**III.**

**పుస్తకాలు, గాలి, వంతెన, సబ్బులు, నదినీరు, పెన్నులు, పార్కు, పాఠశాల, టి.వి., రోడ్డు, వాహనము, వీధి దీపాలు**

పై అంశాల ఆధారంగా ఆర్థిక వస్తువులు, ఉచిత వస్తువులు, పబ్లిక్ వస్తువులను గుర్తించి ఈ కింది పట్టికలో నమోదు చేయండి.

| ఆర్థిక వస్తువులు | ఉచిత వస్తువులు | పబ్లిక్ వస్తువులు |
|---|---|---|
| | | |

**IV.** గ్రహణాలు ప్రజలలో ఉండే అపోహలు ఏవి? వాటిని ఎలా తొలగిస్తావు?

**V.** మీ కిచ్చిన భారతదేశ పటములో కింది వానిని గుర్తించుము.

ఎ. ఢిల్లీ   బి. బక్సార్   సి. అయోధ్య   డి. ప్లాసీ   ఇ. కోల్‌కత

**VI.** ప్రాథమిక హక్కులను పౌరులకు కల్పించడం మానవ అభివృద్ధిలో ఒక మైలురాయి అని ఎట్లు చెప్పగలవు.

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# మాదిరి మదింపు పత్రం
# యూనిట్ పరీక్ష

సమయం : 50 ని॥

విద్యార్థి పేరు : .......................          విషయం : తెలుగు

రోల్ నెంబర్ : ........................          తరగతి : 8వ తరగతి

| విద్యాప్రమాణం | వి.ప్ర- I | వి.ప్ర- II | వి.ప్ర- III | వి.ప్ర- IV | వి.ప్ర- V | వి.ప్ర- VI | వి.ప్ర- VII | మొత్తం గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | | |

---

## I. కవల పిల్లలు పాఠ్యాంశంలోని ఒకటవ పేరా విని కింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి.

1. రాణి సంతానం కోసం ఏం చేసింది?
2. నీవు గుడికి వెళ్ళినప్పుడు! దేవున్ని ఏం కోరుకుంటావు?
3. రాజ్యాన్ని పాలించడానికి! ఏముండాలి! అది ఎలా వస్తుంది?

## II. కింది పద్యాన్ని చదివి భావాన్ని సొంత మాటల్లో రాయండి.

విద్యనిగూఢ గుప్తమగు విత్తము, రూపము పూరుషాళికిన్
విద్య యశస్సు, భోగకరి, విద్యగురుండు విదేశబంధుడున్
విద్య విశిష్ట దైవతము, విద్యకు సాటి ధనంబులేదిలన్
విద్య నృపాల పూజితము, విద్య నెఱుంగనివాడు మర్త్యుడే

## III కింది ప్రశ్నలకు ఆలోచించి సమాధానాలు రాయండి.

1. సంజీవిని ఇస్తూ దుర్గాదేవి గర్గునితో ఏమన్నది?
2. బ్రెయిలీ లిపి నేడు అంధులకు ఏ విధంగా ఉపయోగపడుతోందో రాయండి.
3. మతిహీనుడు పాఠ్య సారాంశం ద్వారా మీరేం గ్రహించారో సొంత మాటల్లో రాయండి.

## IV కింది ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

1. కింది పదాలను ఒకే వాక్యంలో వచ్చేటట్లు రాయండి.

   1. విద్య....        2. సంపద ....

2. కింది పదాన్ని చదవండి దానికి అదే అర్థం వచ్చే పదాన్ని తెలిపి సొంత వాక్యం రాయండి.

    1. ''మక్కువ''

3. కింది వాక్యంలో గీతగీసిన పదానికి అదే అర్థం వచ్చే పదాలు రాయండి.

    ''ధరణి'' పై కాలుష్యం పెరిగి పోయింది.

**V కవల పిల్లల పాఠంలో ''పూటకూళ్ళ పెద్దమ్మ'' రాజు పెద్ద కుమారుడు మధ్య జరిగిన సంఘటనను సంభాషణల రూపంలో రాయండి.**

**VI. పని చేసే వారి స్వభావాన్ని బట్టి కవి - నీచులు - మధ్యములు - ధీరులు అని చెప్పాడు కదా! దీనిపై నీ అభిప్రాయం ఏమిటి?**

**VII. కింది వానికి అడిగిన విధంగా సమాధానాలు రాయండి.**

1. దేవ + ఇంద్రుడు (పదాన్ని కలిపి రాయండి. సంధి కార్యం తెల్పండి.) =
2. అన్నదమ్ములు (ఈ పదానికి విగ్రహ వాక్యం రాసి ఏ సమాసమో తెలపండి.) =
3. ''కరం'' అనే పదానికి నానార్థలు రాసి, ఒక అర్థానికి సొంత వాక్యాన్ని రాయండి.

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# మాదిరి మదింపు పత్రం
# యూనిట్ పరీక్ష

సమయం : 50 ని॥

విద్యార్థి పేరు : ......................  విషయం : తెలుగు

రోల్ నెంబర్ : ......................  తరగతి : 7వ తరగతి

| విద్యాప్రమాణం | వి.ప్ర- I | వి.ప్ర- II | వి.ప్ర- III | వి.ప్ర- IV | వి.ప్ర- V | వి.ప్ర- VI | వి.ప్ర- VII | మొత్తం గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | | |

---

## I. శ్రీలు పొంగిన జీవగడ్డ గేయాన్ని విని, కింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి.

1. ఈ గేయం దేని గురించి చెపుతుంది.
2. వేదాలు ఎన్ని? అవి ఏవి?
3. భారతదేశాన్ని పుణ్యభూమి అని ఎందుకు అన్నారు.

## II. కింది పేరా చదవండి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

"మహారాజా! నీ రాజ్యంలో ఎక్కడా ఆకలి దప్పికలు లేకుండా చూడు. సత్రాలు, చావడులు కట్టించు. చెరువులు తవ్వించు. అడిగిన వాళ్ళకు లేదనకుండా అన్నం పెట్టు. ఏదానమైనా అన్నదానంతో సరికాదని గుర్తించు. ఎవరి శక్తికి తగినట్లుగా వాళ్ళు అన్నదానం చేసేలా నీ ప్రజల్ని ప్రోత్సహించు. రాజుల సొమ్ము బీదసాదలకు, బడుగు జీవులకు అన్నార్తులకు, అనాథలకు, అవిటి వారికి ఆదరవు కావాలి, అక్కరకు రావాలి. అదే ముక్తికి మార్గం" అని వశిష్ఠుడు శ్వేతరాజుకు చెప్పాడు.

1. పేరాలోని మాటలు ఎవరితో ఎవరు అన్నారు?
2. రాజులు చేయాల్సిన పని ఏమి?
3. పై పేరాకు తగిన శీర్షికను సూచించండి.

## III కింది ప్రశ్నలకు ఆలోచించి సమాధానాలు రాయండి.

1. ఎవరైనా యుద్ధాలు ఎందుకు చేస్తారు? యుద్ధాల వల్ల లాభమా? నష్టమా? ఎందువల్ల?
2. ముంగీస దేహం పూర్తిగా బంగారంగా మారాలంటే ఏం జరగాలి?
3. శ్రీలు పొంగిన జీవగడ్డ పాఠ్య సారాంశాన్ని మీ సొంత మాటల్లో రాయండి.

## IV కింది వాక్యాలలో అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

అ. కింది వాక్యంలో ఒకే అర్థాన్ని తెలిపే పదాలు ఉన్నాయి. వాటిని గుర్తించి, రాయండి.

1. విపినాలలో క్రూర జంతువు ఉంటాయి. అరణ్యాలలో మునులు తపస్సు చేస్తుంటారు.
2. ఈ వసుధ పై ఎన్నో నదులు ప్రవహిస్తున్నాయి. ఈ ధరణి పై ఎత్తైన పర్వతాలు ఉన్నాయి.

ఆ. కింది వాక్యాన్ని చదివి, వ్యతిరేకార్థ మిచ్చే వాక్యంగా మార్చి రాయండి.

1. ఆ చెట్టు కొమ్మలు చాలా పెద్దవి.

ఇ. కింది పదానికి అర్థం రాసి, దాని ఆధారంగా సొంత వాక్యం రాయండి.

1. భాగ్యసీమ :

## V "అతిథిదేవోభవ" అన్న శీర్షికతో చిన్న కథ రాయండి.

## VI. దేశగౌరవాన్ని నిలబెట్టడానికి మనం ఏమేమి చేయాలో చెప్పండి.

## VII. కింది వాటికి సమాధానం రాయండి.

1. సోమన + అద్రి (కలిపి రాయండి) =
2. సెలవిచ్చి (ఈ పదాన్ని విడదీసి సంధి పేరు రాయండి) =
3. భారత అనే పేరు గల దేశం. (ఈ విగ్ర వాక్యాన్ని సమాస పదంగా రాయండి). =

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# మాదిరి మదింపు పత్రం
# యూనిట్ పరీక్ష

సమయం : 50 ని॥

విద్యార్థి పేరు : ....................... విషయం : తెలుగు

రోల్‌నెంబర్ : ........................ తరగతి : 6వ తరగతి

| విద్యాప్రమాణం | వి.ప్ర- I | వి.ప్ర- II | వి.ప్ర- III | వి.ప్ర- IV | వి.ప్ర- V | వి.ప్ర- VI | వి.ప్ర- VII | మొత్తం గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | | |

---

## I. "ఆకాశం నిండా'' స్వాతంత్ర్యపు జెండా! గేయాన్ని విని కింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి.

1. ఈ గేయం దేన్ని గురించి చెబుతుంది?
2. మీ పాఠశాలలో జెండాను ఎపుడెప్పుడు ఎగుర వేస్తారు? ఎగురవేసినపుడు ఏం చేస్తారు?
3. మనం జెండాను ఎలా ఎగురవేయాలి? దాని ప్రాముఖ్యత ఏమిటి?

## II. కింది పేరా చదవండి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ఒక్క బోరింగ్ బాయిలో దప్పితే యింకెక్కడా నీళ్ళు లేవు. వరిమళ్ళ ఆశ ఎప్పుడో వదలుకొనిరి. తడిసాలక సెరకు దోటలు గూడా వాడి పోయ. గరక పోసయినా నోటికి దొరక్క గొడ్డు గోదలన్నీ ఎముకల గూళ్ళయిపోయ. రైతులు దిగులుతో చిక్కి సగమైపోయిరి. ఒళ్ళు జబ్బు చేసి మీ అమ్మ మంచం దిగి ఇరవై రోజులాయె. ఆసుపత్తిరి నుంచి మాత్తర్లు తెచ్చిచ్చినా గుణం కనిపించలా. బియ్యం నూకతో జావకాచి తాగిస్తా వుండా.

1. ఈ మాటలు ఎవరు, ఎవరితో అన్నారు?
2. ఒక్క బోరింగ్ బాయిలో దప్పితే యింకెక్కడా నీళ్ళు లేవు? ఈ వాక్యాన్ని బట్టి అక్కడి పరిస్థితి ఎలా ఉందో రాయండి?
3. "అమ్మ'' ఆరోగ్యం ఎలా ఉంది? దానికి కారణాలు ఏమి?

## III కింది ప్రశ్నలకు సమాధానాలు ఆలోచించి రాయండి.

1. నేడు గ్రామాల్లో కరవు పరిస్థితి నెలకొన్నది కదా! ఇలా కరవు రావడానికి కారణాలు ఏమిటి? దాని నెలా దాటవచ్చు?
2. ఆహంకారం వల్ల కలిగే అనర్థాలేమిటో రాయండి?
3. "ఆకాశం నిండా స్వాతంత్ర్యపు జెండా" పాఠ్య సారాంశాన్ని మీ సొంత మాటల్లో రాయండి.

## IV కింది ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

1. కింది పదాలు ఒకే వాక్యంలో వచ్చేటట్లు సొంత వాక్యాన్ని రాయండి.

   1. ధనికులు - పేదలు

2. కింది పదాన్ని చదవండి. దానికి అదే అర్థం వచ్చే పదాన్ని తెలిపి సొంత వాక్యం రాయండి.

   1. విషయం

3. కింది పదాన్ని ఉపయోగించి సొంత వాక్యాన్ని రాయండి.

   1. పరిస్థితి దిగజారింది.

## V మన జాతీయ జెండా చిత్రాన్ని గీయండి. రంగులు వేయండి. జెండాలలోని ఒక్కొక్క రంగు ప్రత్యేకతను వర్ణించండి.

## VI. "ఆకాంశం నిండా స్వాతంత్ర్యపు జెండా" గేయంలో మీకు నచ్చిన పదాలు, పంక్తులు గురించి చెప్పండి అవి మీకు ఎందుకు నచ్చాయో తెలుపండి?

## VII. కింది ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

1. మీకు తెలిసిన ఏవైనా మూడు ద్విత్వాక్షర పదాలు మరియు మూడు సంయుక్తాక్షర పదాలు రాయండి.
2. కింది వాక్యాలలో ఒక వర్గపు అక్షరాలు దాగి ఉన్నాయి. వాటిని గుర్తించి గీతగీయండి.
   బలరాం మంచి ఫలాల కోసం పల్లెలో తోటకు వెళ్ళాడు. ఆ తోటలో పామును చూసి భయపడ్డాడు.
3. కింది వాక్యంలో పరుషాలను గీతగీసి గుర్తించండి.

   కష్టపడి చదివితే ఫలితం తప్పక ఉంటుంది.

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# మాదిరి మదింపు పత్రం
# పరీక్ష

సమయం : 50 ని॥

విద్యార్థి పేరు : ......................  విషయం : సామాన్యశాస్త్రము

రోల్ నెంబర్ : ......................  తరగతి : 6వ తరగతి

| విద్యాప్రమాణం | వి.ప్ర-1 | వి.ప్ర-2 | వి.ప్ర-3 | వి.ప్ర-4 | వి.ప్ర-5 | వి.ప్ర-6 | వి.ప్ర-7 | మొత్తంపై గ్రేడ్ |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | | |

---

I 1. మేఘాలు ఎలా ఏర్పడతాయి?

2. దోశలు తయారు చేయడానికి అవసరమైన వంట దినుసులు ఏవి?

3. అయస్కాంత మరియు అనయస్కాంత పదార్థాలకు రెండేసి చొప్పున ఉదాహరణలు ఇవ్వండి?

II 1. మీ మిత్రుడు మనసులో తలుచుకున్న కూరగాయ "వంకాయ" అయితే ఆ పేరును ఊహించి చెప్పడానికి అవును / కాదు అనే సమాధానాలు వచ్చే కొన్ని ప్రశ్నలు వ్రాయండి.

III 1. నీకిష్టమైన ఏదైనా ఒక అల్పాహారాన్ని తయారు చేసే విధానాన్ని వ్రాయండి? ఉదా॥ చపాతి / ఉప్మా

2. ఒకే పరిమాణం, ఆకారం, రంగులలో ఉన్న రెండు వస్తువులలో ఒకటి అయస్కాంతం, ఒకటి ఇనుపకడ్డీ అయితే వాటిని ఎలా గుర్తిస్తావు? వివరించండి.

IV 1. నీకు తెలిసిన కొన్ని మొక్కల పేర్లను ఆ మొక్కలోని ఏ భాగాన్ని ఆహారంగా ఉపయోగిస్తామో పట్టిక రూపంలో వ్రాయండి.

V దండయస్కాంతం బొమ్మగీసి ధృవాలను గుర్తించండి.

VI వర్షం కురవడాన్ని ప్రకృతి గొప్పతనంగా, అద్భుతమైనదిగా హర్ష అభినందించాడు. దానిని ఎలా సమర్థిస్తావు?

VII 1.నిత్యజీవితంలో అయస్కాంతాల వినియోగాలను నాలుగింటిని వ్రాయండి

2. మీకు ఇవ్వబడిన కవర్‌పై ఉన్న వివరాలను పరిశీలించి కింది వాటి గురించి రాయండి.

1. తినే పదార్థం పేరు :
2. ధర :
3. తయారు చేసిన తేదీ :
4. ఎంత కాలం వరకు వాడవచ్చు :

# సామాన్యశాస్త్రం
# 6వ తరగతి
# యూనిట్ పరీక్ష భారత్వ పట్టిక

సమయం : 50 ని॥

| విద్యాప్రమాణం | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| యూనిట్ | AS1 | AS2 | AS3 | AS4 | AS5 | AS6 | AS7 | Total |
| 1. మన ఆహారం | 01<br>SA | 01<br>E | 01<br>E | 01<br>E | - | - | 01<br>SA | 05 |
| 2. అయస్కాంతాలతో ఆటలు | 01<br>SA | - | 01<br>E | - | 01<br>E | - | 01<br>SA | 04 |
| 3. వర్షం ఎక్కడ నుంచి వస్తుంది? | 01<br>E | - | - | - | - | 01<br>E | - | 02 |
| మొత్తం | 03 | 01 | 02 | 01 | 01 | 01 | 02 | 11 |

## కేటాయించిన సమయం (సుమారు)

| Type of Questions | No. Of Questions | Time Allotted | Total time Required |
|---|---|---|---|
| Essay | 07 | 5 | 35 |
| Short Ans | 04 | 3 | 12 |
| Total | 11 | 8 | 47 |

# Rajiv Vidya Mission, Andhra Pradesh
# Model Unit Test Paper

Time : 50 mnts

**Name :** ……………. **Class : VI**

**Roll No :** ……………. **Subject : Social Studies**

| Academic Standards | A.S. 1 | A.S.2 | A.S.3 | A.S.4 | A.S.5 | A.S.6 | Overall Grade |
|---|---|---|---|---|---|---|---|
| Grades | | | | | | | |

**I. Answer the following Questions**

1. "Sun always rises in the east". Find the reason.
2. Compare the tools used by the earliest people with those of modern times.
3. Explain the formation of Deltas.

**II.** Read about "Soils" in your text book page no. 34 and answer the following question.

In which type of soils will crops grow well? why?

**III.** A table is given below showing some details of the village 'penamakuru'. prepare a similar table showing the details of your village.

| Sl. No | Penamakuru | Details |
|---|---|---|
| 01 | Crops | Turmeric, Banana, Guava, Paddy, Sugarcane, vegetables et |
| 02 | Professions | Basket weaving, Sheep rearing, Poultry, driver etc. |
| 03 | Houses | Huts, Houses with tiled roofs, Houses with concrete slabs |
| 04 | Soils | Alluvial and Black soils |

**IV.** Now a days all the farmers prefer cash crops like cotton, sugar cane and turmeric to the food crops. Does this lead to any problems? How?

**V.** Draw a Sketch Map that shows the way from your school to your home.

**VI.** Explain the greatness of "Shared Living".

# Rajiv Vidya Mission, Andhra Pradesh
# Model Unit Test Paper

**Time : 50 mnts**

**Name : …………….** **Class : VII**

**Roll No : …………….** **Subject : Social Studies**

| Academic Standards | A.S. 1 | A.S.2 | A.S.3 | A.S.4 | A.S.5 | A.S.6 | Overall Grade |
|---|---|---|---|---|---|---|---|
| Grades | | | | | | | |

**I. Answer the following Questions**

1. Why are the levels of all the seas are equal in the world?
2. Explain the main stages of the water cycle?
3. What are the similarities that you find between the surface of the earth and the bottom of the sea?

**II.** Read the lesson 4 in your text book from the page no. 33 2nd paragraph to page no. 34 1st paragraph. It tells you about Tata Rao, a fisher man who owns a mechanical boat.

Now answer the following question.

How the middle men are involved in the fish business and earn more money than the fishermen?

**III.** Let the students participate in the project work of "Village Tank" which is given in the text book page no. 23, based on their performance and allot each individual an appropriate grade.

**IV.** There should be some restrictions on digging tube wells in areas where there is shortage of ground water. Why?

**V.** Locate the following in the Out Line Map of Andhra Pradesh given.

(a) Bay of Bengal (b) Arabian sea (c) River Krishna

(d) River Godavari (e) River Penna

**VI.** Human errors are also a cause for the occurrence of floods. How?

# Rajiv Vidya Mission, Andhra Pradesh
# Model Unit Test Paper

**Time : 50 mnts**
**Name : …………….** **Class : VIII**
**Roll No : …………….** **Subject : Social Studies**

| Academic Standards | A.S. 1 | A.S.2 | A.S.3 | A.S.4 | A.S.5 | A.S.6 | Over all Grade |
|---|---|---|---|---|---|---|---|
| Grades | | | | | | | |

**I. Answer the following Questions**

1. Explain the hypothesis of the Origin of the Solar System?
2. “Battle of Buxar” war is more important then “Battle of Plassey” give reasons?
3. What does Economics study?

**II.** Read your text book page no. 73 & 74, on “The impact of British rule on village economy”.
Now answer the following question.
Explain with an example, how the Indian rural economy collapsed by the British economic policies?

**III.**

**Books , Air, Bridge, Soaps, River water, Pens, Park, School, T.V., Road, Vehicle, Street Light.**

Some goods are given above. Write them under proper headings in the table given below.

| Economic Goods | Free Goods | Pubic Goods |
|---|---|---|
| | | |

**IV.** What are the general myths and beliefs on Eclipses among the people? How will you make dispel them myths and beliefs?

**V.** Locate the following places on the given outline map of india
(a) Delhi (b) Buxar (c) Ayodhya
(d) Plassey (e) Culcutta

**VI.** How can you say that, providing Fundamental Rights to the citizens is a mile stone in human development

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# మాదిరి మదింపు పత్రం
# యూనిట్ పరీక్ష

సమయం : 50 ని॥

విద్యార్థి పేరు : .......................   విషయం : జీవశాస్త్రం

రోల్ నెంబర్ : ........................   తరగతి : 8వ తరగతి

| విద్యాప్రమాణం | వి .ప్ర-1 | వి.ప్ర-2 | వి.ప్ర-3 | వి .ప్ర-4 | వి.ప్ర-5 | వి.ప్ర-6 | వి.ప్ర-7 | మొత్తంపై గ్రేడ్ |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | | |

---

I 1. మీకు తెల్సిన ఒక శాస్త్రజ్ఞుని పరిశోధనలను తెల్పండి

2. కణజాల వర్ధనము అనగానేమి? దాని వల్ల కలిగే లాభములను తెల్పండి

3. జాతి, ప్రజాతి పదాలను ఒక ఉదాహరణ సహితంగా వివరించండి.

II జంతువుల వర్గీకరణపై ఏవైనా రెండు ప్రశ్నలు వ్రాయండి.

III జూలై నెల వరకు జరిగిన ప్రయోగాలలో ఒక దానిపై ప్రయోగ అమరిక / ప్రయోగ పద్ధతి / ఫలితాల విశ్లేషణను విద్యార్థిచే చేయించి గ్రేడ్‌ను మదింపు చేయండి.

IV జూలై నెల వరకూ జరిగిన సిలబస్‌లోని ఏదైనా ఒక ప్రాజెక్టు పనిలో మీరు గమనించిన అంశముల ఆధారంగా గ్రేడ్‌ను మదింపు చేయండి.

V అమీబా బొమ్మ గీసి భాగములను గుర్తించుము

VI పరిశోధన సంస్థలు లేకుంటే ఏమి జరుగుతుంది?

VII మీ బంధువుల ఇంట్లో బాబు పుట్టాడు. అతడు వ్యాధుల బారిన పడకుండా ఉండటానికి ఎలాంటి సలహాలను ఇస్తావు.?

# జీవశాస్త్రం
# 8వ తరగతి
# యూనిట్ పరీక్ష భారత్వ పట్టిక

సమయం : 50 ని॥

| విద్యాప్రమాణం | విజ్ఞానశాస్త్ర చరిత్ర పరిధి | సూక్ష్మ జీవుల ప్రపంచము | మొత్తం |
|---|---|---|---|
| విషయావగాహన. | 3 | - | 3 |
| ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం. | 1 | - | 1 |
| ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు | మొత్తం పాఠ్యాంశాల నుండి | | 1 |
| సమాచార సేకరణ ప్రాజెక్టు | మొత్తం పాఠ్యాంశాల నుండి | | 1 |
| బొమ్మలు గీయడం, నమూనాలు తయారు చేయడం. | - | 1 | 1 |
| సౌందర్యాత్మక స్పృహ, ప్రశంసించడం. | 1 | - | 1 |
| జీవవైవిధ్యము / నిత్యజీవితంలో వినియోగం | 1 | - | 1 |
| **మొత్తం** | 6 | 1 | (7+2) 9 |

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# మాదిరి మదింపు పత్రం
# యూనిట్ పరీక్ష

సమయం : 50 ని॥

విద్యార్థి పేరు : ....................... విషయం : భౌతిక రసాయన శాస్త్రం

రోల్ నెంబర్ : ........................ తరగతి : 8వ తరగతి

| విద్యాప్రమాణం | వి .ప్ర-1 | వి.ప్ర-2 | వి.ప్ర-3 | వి .ప్ర-4 | వి.ప్ర-5 | వి.ప్ర-6 | వి.ప్ర-7 | మొత్తంపై గ్రేడ్ |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | | |

---

I కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. మన విశ్వంలో ఏమేమి ఉన్నాయి?
2. భౌతిక, రసాయన మార్పుల మధ్య తేడాలు ఏవి?
3. సంకేతానికి, సాంకేతికానికి మూడేసి ఉదాహరణ లివ్వండి.

II 1. ''బృహస్పతి అతి పెద్దగ్రహం, బుధుడు అతి చిన్న గ్రహం. వీటి మధ్య శుక్రుడు, భూమి, కుజుడు అనే గ్రహాలున్నాయి. ఈ సమాచారం ఆధారంగా రెండు ప్రశ్నలు తయారు చేయండి.

2. పొడవు మూలరాశి, దాని ప్రమాణం మీటరు. దానితో కనుగొన గలిగే ఉత్పన్న రాశులు, వాటి ప్రమాణాలు వ్రాయండి.
3. కాపర్, కార్బన్ కాడ్మియం కాల్షియంల సంకేతాలు వ్రాయండి. వాటి నుండి నీవు ఏం గమనిస్తావు?

III వెర్నియర్ కాలిపర్స్ ఉపయోగించి, వస్తువు పొడవును ఎట్లా కనుగొన్నావో వివరించి, సూత్రాన్ని వ్రాయండి.

IV నిత్యజీవితంలో మనం వాడుతున్న నాలుగు రసాయన పదార్థాల పేర్లు, వాటి ఫార్ములాలు వ్రాయండి.

V ద్రవాల ఘన పరిమాణాలను కొలిచే పరికరాల పటాలను గీయండి.

VI మన సూర్య కుటుంబంలో భూగ్రహంపై కాక వేరే గ్రహంపై ప్రాణులు ఉండే అవకాశం ఉందా? ఎందువల్ల?

VII రాత్రిపూట, ఆకాశం నుండి చుక్కలు రాలడం గమనించావా? అవి ఏమిటి? అవి భూమిపై పడటం వల్ల జీవరాశికి లాభమా? నష్టమా? వివరించండి?

# భౌతిక రసాయన శాస్త్రం

## 8వ తరగతి

## యూనిట్ పరీక్ష భారత్వ పట్టిక

**సమయం : 50 ని॥**

| యూనిట్ పేరు | As1 | As2 | As3 | As4 | As5 | As6 | As7 | Total |
|---|---|---|---|---|---|---|---|---|
| భౌతిక శాస్త్రం<br>1.మన విశ్వం | 1 | 1 | | | | 1 | 1 | 4 |
| 2. కొలతలు | | 1 | 1 | | 1 | | | 3 |
| రసాయన శాస్త్రము<br>1.పదార్థాలపై వేడిమి చర్య | 1 | | | | | | | 1 |
| 2. సంకేతాలు సాంకేతికాలు - రసాయన సమీకరణాలు | 1 | 1 | 1 | | | | | 3 |
| మొత్తం | 3 | 3 | 1 | 1 | 1 | 1 | 1 | 11 |

| Long Answer Questions | Short Answer Questions | Very Short Answer Question |
|---|---|---|
| 04 | 05 | 02 |

# Rajiv Vidya Mission, Andhra Pradesh
# Model Unit Test Paper

**Time : 50 mnts**
**Name : .................** **Class : 6th**
**Roll No : .................** **Subject : General Science**

| **Academic Standards** | **A.S. 1** | **A.S.2** | **A.S.3** | **A.S.4** | **A.S.5** | **A.S.6** | **Overall Grade** |
|---|---|---|---|---|---|---|---|
| Grades | | | | | | | |

---

I 1. How are clouds formed? Explain?

2. List out the ingredients required to prepare Dosa?

3. Give two examples each for magnetic and non–magnetic substances?

II Ask your friend to think of the name of any Vegetable. If it is Brinjal, write some yes / no answer questions that you ask your friend to get the answer "Brinjal"

III **1.** Write down the process of making any snack of your choice? Ex. Upma.

2. There are two similar bars of same length, shape and colour. One of them is a magnet and another one is a piece of Iron? Can you findout which one of these is a magnet? Explain the process of differentiating both?

IV List out the names of some plants that grow in your village. Which parts of it are used as food? List out them and put in a Tabular form.

V Draw a bar magnet and locate the poles?

VI How do you appreciate the contribution of "water cycle" in making water available for various needs of plants and animals?

VII **1.** Write down any four uses of bar magnets in our daily life?

2. Read the information, given on the wrapper provided to you and answer the following

1) Name of the food item 2) Cost:

3) Date of manufacturing: 4) Date of expiry :

**Subject : Science** **Class : VI**

| **S. No** | **Unit** | AS1 | AS2 | AS3 | AS4 | AS5 | AS6 | AS7 | Total |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Our food | 01 SA | 01 E | 01 E | 01 E | - | - | 01 SA | 05 |
| 2 | Playing with Magnets | 01 SA | - | 01 E | - | 01 E | - | 01 SA | 04 |
| 3 | Where does rain come from | 01 E | - | - | - | - | 01 E | - | 02 |
| | **Total** | **03** | **01** | **02** | **01** | **01** | **01** | **02** | **11** |

| Type of Questions | No. Of Questions | Time Allotted | Total time Required |
|---|---|---|---|
| Essay | 07 | 5 | 35 |
| Short Ans | 04 | 3 | 12 |
| **Total** | **11** | **8** | **47** |

# Rajiv Vidya Mission, Andhra Pradesh
# Model Unit Test Paper

**Time : 50 mnts**
**Name : .................** **Class : 7th**
**Roll No : .................** **Subject : General Science**

| Academic Standards | A.S. 1 | A.S.2 | A.S.3 | A.S.4 | A.S.5 | A.S.6 | A.S.6 | Overall Grade |
|---|---|---|---|---|---|---|---|---|
| Grades | | | | | | | | |

---

**I.** Answer the following Questions

1. Prepare a list of food items taken in lunch. Record the components of the food items.
2. The liquid left by the wasp while biting is Acidic in nature. What treatment could be given at the bitten place?
3. What are the differences between Camel hair and Angora goats hair?

II. **1.** What happens if our food does not contain fibre content?

2. Prepare four questions to know the properties of Acids and Bases

3.What happens, if we do not take balanced diet?

III Assess the pupils on conducting any experiment in the class room, by taking the following into account.

a. Collection of objects b. Process of using the collected objects

c. Precautions taken while conducting the experiment etc.

IV Assess the students based on the project taken or the information collected by them previously.

Ex: 1. Testing of food items 2. Litmus test of Acid and Base etc.

V Draw a chart showing the life cycle of silk – worm

VI We know that nature is a big laboratory consisting of a very large number of natural indicators. How do you feel about that nature?

VII How is water useful to our body?

# Rajiv Vidya Mission, Andhra Pradesh
# Model Unit Test Paper

**Time : 50 mnts**

**Name : .................** **Class : 8th**

**Roll No : .................** **Subject : Physical Science**

| **Academic Standards** | **A.S. 1** | **A.S.2** | **A.S.3** | **A.S.4** | **A.S.5** | **A.S.6** | **A.S.7** | **Overall Grade** |
|---|---|---|---|---|---|---|---|---|
| Grades | | | | | | | | |

**I. Answer the following Questions?**

1. What do you find in our universe?
2. What are the differences between physical and chemical changes?
3. Write three examples for each of symbol and formula

II 1.. "Jupiter is the biggest planet. Mercury is the smallest planet. Venus, Earth and Mars are between them. "Based on this information, prepare two questions.

2. Length is the fundamental quantity. Its unit is meter. Write units of derived quantities that can be found with this.
3. Write symbols of Copper, Carbon, Cadmium and Calcium. what do you observe from these symbols?

III. Explain how the length of an object found by you by using Vernier calliperse? Give the formula.

IV. Write names and formula of any four chemical substances that we use in our daily life.

V Draw the diagram of instruments used to measure the volume of liquids.

VI. Does the life exist on the planets other than Earth in our solar system? Give reasons?

VII. Have you ever observed falling stars at nights? What are its effects on living beings? Explain?

# Unit Test

**Subject : Class – VIII**

| **Educational standard** | **History science** | **Microbial worked** |
|---|---|---|
| Conceptional understanding | 3 | |
| Asking question and making hypotheris | 1 | |
| Experimentation and field investigation | | 1 |
| Informations skills projects | 1 | |
| Communication through Drawing / model making | | 1 |
| Appreciation and asthetic sences / values | 1 | |
| Application to daily life / concern to biodiversity | 1 | |
| **Total** | **7** | **2** |

# Rajiv Vidya Mission, Andhra Pradesh
# Model Unit Test Paper

**Time : 50 mnts**

**Name : .................** **Class : 8th**

**Roll No : .................** **Subject : Bio Science**

| **Academic Standards** | **A.S. 1** | **A.S.2** | **A.S.3** | **A.S.4** | **A.S.5** | **A.S.6** | **A.S.7** | **Overall Grade** |
|---|---|---|---|---|---|---|---|---|
| Grades | | | | | | | | |

I 1. Write the inventions of any famous scientist you know.

2. What is tissue culture? What are the uses?

3. Define and explain species, genus with suitable example.

II. Write two question on classifications of animal kingdom

III. Assess the grade on the experimental arrangement / method of experiment / analysis of the result on any experiment made by pupil conducted in month of June / July.

IV. What did you observe in project work carried in the month of June / July

V. Draw the figure of Amoeba and label its parts.

VI. What happens, If research institutions are not present?

VII. A baby is born to one of your relatives. what suggestions do you make for preventing their child from diseases.